keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

మంగళవారం 18, ఏప్రిల్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా

# 'డబల్' ఇండ్లు

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- టేకులపల్లిలో 263 మంది లబ్ధిదారులకి ఇళ్ల పట్టాలు పంపిణీ

**ఖమ్మం, ఏప్రిల్ 17-కెరటం న్యూస్ :**

డబల్ బెడ్ రూం ఇండ్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం మంత్రి నగరంలోని టేకులపల్లి కేసీఆర్ టవర్స్ డబల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులు 263 మందికి ఇళ్ల పట్టాలను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మొదటి విడత సుమారు ఒక వేయి మంది లబ్దిదారులకు పట్టాలు అందజేసినట్లు, రెండో విడత మంజూరు లబ్దిదారులకు ప్రస్తుతం పట్టాలు అందజేస్తున్నట్లు తెలిపారు. 11 ఎకరాల్లో 1250 ఇండ్లు ఒకేచోట ఒక గేటెడ్ కమ్యూనిటీగా రూపుదిద్దుకున్నాయన్నారు. ఒక్కో ఇంటిపై రూ. 6 లక్షలు వెచ్చించినట్లు, విద్యుత్, అంతర్గత రోడ్లు, త్రాగునీరు, డ్రెయిన్స్ అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రం ఖమ్మం నియోజకవర్గంలో రూ.120 కోట్ల ఖర్చుతో 2 వేలకు పైగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు చేసినట్లు ఆయన అన్నారు. వైఎస్ఆర్ నగర్, మల్లెమడుగు, అల్లిపూర్ లలో ఇంకో 400 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఇండ్ల నిర్మాణ సమయంలో 40 కి పైగా సార్లు పనుల పురోగతిపై తనిఖీలు చేసినట్లు, రోడ్లకు రూ. 4 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన అన్నారు. డబల్ బెడ్ రూం లబ్దిదారుడి స్వంతమని, వారి ఆస్తిని వారు కాపాడుకోవాలని, ఇది కోల్పోతే మళ్ళీ జన్మలో రాదని, దీనిని దుర్వినియోగం చేయొద్దని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఏఎంసి చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులకు త్వరగా

# పరిష్కార మార్గం చూపాలి

- అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్

**ఖమ్మం, ఏప్రిల్ 17-కెరటం న్యూస్ :**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కార మార్గం చూపాలని అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్.మధు సూదన్ అధికారులకు సూచించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరం "గ్రీవెన్స్ డే"లో అర్జీదారుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తగు చర్య నిమిత్తం ఎండార్స్ చేశారు. చింతకాని మండలం కొదుమూరుకు చెందిన శ్రీరామ రమాదేవి, భర్త (లేటు) శ్రీనాధ్ 26 జూన్ 2021న కరోనాతో మరణించినారని ప్రభుత్వం నుండి అందే ఆర్థిక సహాయం అందించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలకై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారికి సూచించడమైనది. కల్లూరు మండలం యర్రబంజర గ్రామంకు చెం దిన గుగులోతు రాములు తనకు గోకవరం రెవెన్యూ గ్రామం లో ఖాతానెం. 738లో సర్వేనెం.61/అ/1/2, 64/1/ర%ఖ %/1/1, 69/ఇలో య?4%--%00ల భూమికి వేరొకరికి పాస్‌బుక్ ఇవ్వడం జరిగినదని ఇట్టి విషయంలో తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యకై ధరణి సెక్షన్ అధికారికి సూచించినారు. బోనకల్ మండలం రాపల్లి గ్రామంకు చెందిన మన్నెపల్లి సత్యనారాయణ తనకు రాపల్లి గ్రామ రెవెన్యూ నందు సర్వే నెం.234అ1/2 1%--%00లో పట్టాభూమి వారసత్వంగా వచ్చిన మెట్ట భూమి కలదని అట్టి భూమి ప్రభుత్వ భూమిగా నమోదు కావడం జరిగినదని సరిచేసి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలకై సూచించినారు. మహ్మదాపురం గ్రామంకు చెందిన గ్రామస్తులు తమ గ్రామంలో సుబ్లేడు క్రాస్ రోడ్ వద్ద వరంగల్ హైవే దారివద్ద సుబ్లేడు డాంబర్ రోడ్డుకు ఆనుకొని ఒక మీటరు వదిలి బండపట్ల శ్రీను అనే అతను రేకుల షెడ్ నిర్మించి బెల్టుషాపు, హోటల్ నిర్వహించుచున్నాడని అచ్చట పార్కింగ్ చేసే వాహనాల వల్ల అనేక ప్రమాదల సంభవిస్తున్నాయని అట్టి షాపును తొలగింప చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలు చేపట్టాల్సిందిగా రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజీనీరుకు సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పాల ఉత్పత్తిదారుల అసోసియేషన్ వినియోగదారులు విజయ డైరీలో నాలుగ సంవత్సరాల నుండి పాడిరైతులకు నగదు ప్రోత్సాహకం బకాయిలు కలవని, విజయ డెయిరీని నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకోగలరని సమర్పించిన దరఖాస్తును విచారణ చేసి తగు చర్యలకై ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు. "గ్రీవెన్స్ డే"లో శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి అర్.శిరీష, ఆర్.డి.ఓ రవీంధ్రనాద్, అధికారులు పాల్గొన్నారు.

# ఓపెన్ ఇంటర్, టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్

**ఖమ్మం, ఏప్రిల్ 17-కెరటం న్యూస్ :**

జిల్లాలో ఓపెన్ ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ అన్నారు. సోమవారం ఐడిఓసి అదనపు కలెక్టర్ చాంబర్‌లో అధికారులతో అదనపు కలెక్టర్ తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం, హైద్రాబాదు వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ధేశించిన షెడ్యూలు ప్రకారం పరీక్షలు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 25 ఏప్రిల్ నుండి 04 మే 2023 వరకు ఓపెన్ ఇంటర్, పదో తరగతి పరీక్షలు జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఓపెన్ ఇంటర్‌కు సంబంధించి 1278 మంది, పదవ తరగతి పరీక్షలకు, 817 మొత్తం 2095 మంది బాల, బాలికలు పరీక్షలు రాయనున్నట్లు, వీటి నిర్వహణకు 10 పరీక్షా కేంద్రాలను 10 వ తరగతి పరీక్షలకు (04) ఇంటర్మీడియట్ పరీక్ష లకు (06) ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. థీయరీ పరీక్షలకు ఉ.9.00 నుండి మ.12.00 గంటల వరకు మధ్యాహ్నము 02.30 నుండి 05.30 వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ తేది.12-5-2023 నుండి 19-05-2023 వరకు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రానికి పరీక్ష ప్రారంభానికి 30 నిమిషముల ముందు నుండి అనుమతించబడుతుందన్నాని, పరీక్ష ప్రారంభమైన తరువాత పరీక్షా కేంద్రము నుండి పరీక్ష ముగిసే సమయం వరకు ఏ అభ్యర్ధిని బయటకు అనుమతించబడరని తెలియజేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులు ఏర్పాట్లు చేయాలని, వేసవి దృష్టా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ఓ.అర్.ఎస్. ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వచేయుటకు పోలీస్ స్టేషన్లలో తగిన ఏర్పాట్లు చేయాలని, పటిష్ట బందోబస్తు చేపట్టాలని ఆయన అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ సహాయ సంచాలకులు ఎం.వి.చారీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, డి.సి.టి.ఓ ఎస్ఎస్ ఎం.పాపారావు, పోలీసు, పోస్టల్, విద్యుత్ శాఖ, ఆర్.టి.సి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తస్మాత్ జాగ్రత్త

## సన్‌స్ట్రోక్‌తో పెను ప్రమాదం



- షుగర్ వ్యాధిగ్రస్తులు, వృద్ధులు, చిన్నారులకు ముప్పు..

- జాగ్రత్తలు తీసుకోకుంటే మూల్యం చెల్లించాల్సిందే..

- ప్రముఖ తొలి మహిళా ఎండో క్రైనాలజిస్ట్ డా.కావ్యచంద్ యాలమూడి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

**భద్రాద్రి జిల్లా పాల్వంచ** ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి వారం రోజుల కిందట వడదెబ్బకు గురై షుగర్ లెవెల్స్ ఏకంగా 680కి పెరిగాయి. దీంతో అతను అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది ఖమ్మంలోని డా.కావ్య హాస్పిటల్స్‌కు తీసుకొచ్చారు. అతడిని పరిశీలించిన డా.కావ్య యాలమూడి వడదెబ్బ మూలంగానే ఈ పరిస్థితి దాపురించిందని ట్రీట్‌మెంట్ ప్రారంభించి 18గంటల్లోనే ఆతనిని కోమానుండి బయటికి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డా.కావ్య సూచించారు.



### వేసవితాపం నుండి కాపాడుకోండి..

ఇప్పటికే భానుడు ఉగ్రరూపం దాల్చాడు.. సూర్యాపేటలో ఏకంగా 44డిగ్రీలు, బొగ్గుగనులున్న ప్రాంతాల్లో 45డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.. అక్కడక్కడ వడదెబ్బకు ప్రాణా లు కోల్పోతున్న వారి వార్తలు ప్రసార మాధ్యమాల్లో వింటూనే ఉన్నాం.. ఒక్కోసారి అసాధారణంగా మారిపోతున్న వాతావరణ పరిస్థితుల్లో ప్రజలు తమ ప్రాణాలు కాపాడుకు నేందుకు గాను తగి న జాగ్రత్తలు తీసుకోక తప్పదని తొలి మహిళా ఎండో క్రైనాలజిస్ట్, మహిళా ఫిజీషియన్ డా.కావ్యచంద్ యాలమూడి సూచి స్తున్నారు. పిల్లలు, వృద్ధులు, షుగర్ పేషెంట్లు ఎండ తీవ్రతకు చిగురుటా కుల్లా వణికిపోతుంటారనీ, వేసవితాపం నుండి ఎలా రక్షించుకోవా లో తెలియజేస్తూ డా.కావ్య సోమవారం కెరటం న్యూస్‌కు ప్రత్యేకం గా ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రధానంగా షుగర్ పేషెంట్లు, చిన్నారులు ఎట్టిపరిస్థితుల్లోనూ వేసవి నుండి తమనుతాము కాపాడుకోవాలని డా.కావ్య తెలిపారు.

### సమ్మర్‌లో పొంచి ఉన్న ముప్పు..

ప్రస్తుత వేసవిలో సాధారణ పరిస్థితులకు భిన్నంగా అసాధా రణ ఎండలు మండిపోతున్నాయి. ఇప్పటికే అక్కడక్కడ వడదెబ్బకు ప్రాణాలు కోల్పోయిన వారిని కూడా చూస్తున్నాం. ఈపరిస్థితుల్లో ప్రధానంగా వృద్ధులు, చిన్నారులు, షుగర్‌వ్యాధి గ్రస్తులు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే ముప్పు తప్పదని డా.కావ్య అన్నారు. సకా లంలో అల్పాహారం తీసుకోవాలి. వీలైంత మేరకు తెల్లని కాటన్ దుస్తులను వాడాలని కోరారు. మజ్జిగ, ద్రవాహారం ఎక్కువగా తీసు కోవాలన్నారు. వ్యాయామం చేసేవారు నీటిలో నిమ్మరసం, ఉప్పు కలిపి తీసుకోవాలి, కొన్ని రకాల పండ్లు ముఖ్యంగా పుచ్చకాయ, కొబ్బరిబోండాం, తాటి ముంజలు తీసుకోవాలనీ, తద్వారా, తలపై టోపీ, గొడుగును వినియోగించుకుని సూర్య కిరణాలనుండి రక్షించుకోవాలన్నారు. ఎండ వేడి ధాటికి శరీరంలోని లవణాలు, చెమట రూపంలో బయటికి వెళ్లిపోతుంటాయి. పెద్దలతో పోల్చితే పిల్లల్లో శరీర ఉష్ణోగ్రతలను నిరోధించే వ్యవస్థ అంతగా అభివృద్ధి చెందదు. వడదెబ్బ లక్షణాలుంటే వెంటనే హాస్పిటల్‌కు వెళ్లి వైద్యుని సంప్రదించాలని ఆమె తెలిపారు.





### ఈ లక్షణాలుంటే జాగ్రత్త సుమా..

వేసవిలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు సాధ్యమైనంత మేరకు ఉదయం 11గంటల తరువాత ఇంటిపట్టునే ఉండటం మేలని డా.కావ్య సూచించారు. తల తిరగడం, కండ్లు తిరిగి కిందపడిపోవడం, ఆయాసం, చెమటలు పట్టడం, నీరసం, విరేచనాలు పదేపదే కావడం, వాంతులు, జ్వరం, తదితర లక్షణాలు వడదెబ్బ లక్షణాలుగా తెలిపారు. ఈ పరిస్థితుల్లో బీపీ తగ్గడం, అపస్మారక స్థితిలోకి వెళ్లడం, ఒక్కో సారి ఆరోగ్యం క్షీణించి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ఓజోన్ పొర నానాటికీ క్షీణిస్తూ మానవాళికి పెనుప్రమాదకరంగా మారుతున్నందునే అసాధారణ ఎండలు కాస్తున్నాయనీ, మానవుడు సృష్టించి కాలుష్యం వల్లనే ఈ పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. ఎక్కువగా నీళ్లు తాగడం, నీటి శాతాన్ని పెంచే ఆహారం, పండ్లు తీసుకోవడం ఉత్తమం అన్నారు. నల్లని దుస్తులు ధరించవద్దన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు దగ్గర ఉంచుకుని వేడి నుండి కాపాడుకోవాలన్నారు. నాలుక తడారిపోతున్నప్పుడు, గొంతు పొడిబారి పోతున్నప్పుడు, చర్మం డ్రై అయినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డయాబెటీస్, థైరాయిడ్, ఇతర ఆరోగ్యకర లక్షణాలుంటే జాగ్రత్తగా ఉండాలని డా.కావ్యచంద్ యాలమూడి తెలిపారు.

# మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి**

**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



రబీ సీజన్లో పండిన మొక్కజొన్నలు ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి అని ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతులు అదనపు కలెక్టర్ మధుసూదనరావు కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ అకాల వర్షాలు వడగండ్ల వానతో రైతులు నష్టపోయి ఉన్నారని, మొక్కజొన్న పంట పొలం నుండి బయటకు తీసుకు రావడానికి కోత మిషన్, కూలీలు ఖర్చు గతం కంటే రెండు రెట్లు ఎక్కువగా అవుతుంది మరోవైపు రోజు రోజుకు మొక్కజొన్న ధర తగ్గి పోతుంది అన్నారు. క్వింటాళ్లకు 2300 రూపాయలు ఉన్న ధర ఐదు వందల రూపాయలు పైగా తగ్గి 1800 రూపాయలు కు ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేయడం జరుగుతుంది, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాళ్లకు 1960 ఉందని ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి అని కోరారు, జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి అని అదనపు కలెక్టర్ మధుసూదనరావు దృష్టి కి తీసుకువచ్చారు, జిల్లా లో వరి కోతలు ప్రారంభం అయిన గ్రామాల్లో ధ్యానం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సివిల్ సప్లయ్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు చింతనిపు చలపతిరావు ఎస్కే మీరా, తుళ్ళూరి రమేష్, తాళ్ళపల్లి కృష్ణ, చెరకు మల్లి కుటుంబరావు, మాడుపల్లి గోపాల్ రావు,జోన్నబోయిన అంజయ్య, అన్నావరపు వెంకటేశ్వరరావు, కిన్నెర ప్రభాకరరావు రైతులు పాల్గొన్నారు.

# పోడు భూములకు హక్కు పత్రాలు వెంటనే పంపిణీ చేయాలి

**పోడు రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలి**

**ఖమ్మంలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కొరకు**

**ఐటిడిఏ ఏర్పాటు చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం**

**కారేపల్లి (వైరా), కెరటం న్యూస్**



రాష్ట్రం వ్యాప్తంగా పోడు భూములు సర్వే నిర్వహించి హక్కు పత్రాలు పంపిణీకి సిద్ధం అని ప్రకటించిన ప్రభుత్వం పోడు రైతులకు హక్కు పత్రాలు ఎందుకు అందజేయడం లేదో ప్రభుత్వం స్పష్టం చేయాలని, ఇప్పటికైనా ప్రభుత్వం కాలయాపన చేయకుండా తక్షణమే హక్కు పత్రాలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న పోడు దరఖాస్తులను తిరిగి పరిశీలించి హక్కు పత్రాలు ఇవ్వటానికి ప్రభుత్వం సిద్ధం కావాలని రైతుల పక్షాన కోరారు. పోడు గిరిజన రైతులందరికీ గిరి వికాస్ పథకం కింద బోర్లు, విద్యుత్, సౌకర్యం కల్పించాలని, పోడు రైతులపై అడవి శాఖ అధికారులు పెట్టిన అక్రమ కేసులను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా ఐదు లక్షల మంది జనాభా కలిగిన గిరిజనుల. సంక్షేమం, విద్య, అభివృద్ధి కొరకు వెంటనే ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు. గిరిజన, పేదలు నివాసం ఉంటున్న గుడిసెల స్థానంలో ఇళ్ల నిర్మాణ పథకం కింద ఐదు లక్షల రూపాయలు విడుదల చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.



# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి -సిపిఎం

**ఖమ్మం రూరల్ , కెరటం న్యూస్**

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అరేంపుల,బారెగూడెం గ్రామాల్లో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం రూరల్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడారు. అరేంపుల, బారుగూడెం గ్రామాల్లో ప్రభుత్వ స్థలం ఉన్నదని ఆ స్థలాన్ని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సుందరయ్య వర్ధంతి సందర్భంగా మే 19వ తేదీన ఆ స్థలంలో గుడిసెలు వేయడం జరుగుతుందన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఖమ్మం రూరల్ తాసిల్దార్ తాళ్లూరి సుమకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్,జిల్లా కమిటీ సభ్యులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,షేక్ బషీరుద్దీన్,నాయకులు పెరుమళ్ళపల్లి మోహన్ రావు,వల్లూరి సీతారాం రెడ్డి,గడ్డం వెంకటయ్య, షేక్ మౌలానా,సాధిక్, తిరపయ్య,పి. రవికుమార్,లక్ష్మయ్య,గోపి,అనిల్,నాగేశ్వరరావు,కృష్ణ, అరుణ,సరిత,ఉష తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు కాంగ్రెస్ దే..!

**వార్ వన్ సైడ్ అంటే కాంగ్రెస్ కాంగ్రెస్ సైడని అర్థం**

**పాలేరు లో నేనే పోటీ చేస్తా**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు**

**టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీ దే అని టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ముదిగొండ మండలం వెంకటాపురం లో మీడియా ప్రతినిధులతో ఆయన ఇష్టాగోష్టి గా మాట్లాడారు. వార్ వన్ సైడే అని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతున్నారంటే ఆయన ఏ పార్టీ నుంచి గెలిచారో అ పార్టీదే వార్ వన్ సైడ్ అని అర్థమని పేర్కొన్నారు. మా కుటుంబం కమ్యూనిస్టు కుటుంబం అయినప్పటికీ నేను ఆ పార్టీ సభ్యుడ్ని కాదన్నారు. ప్రజాప్రతినిధులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వానికి తెలియజేసేందుకే ఓడి పోతామని తెలిసినప్పటికీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేశామన్నారు. ఆ ఎన్నికల్లో 90 ఓట్లున్న కాంగ్రెస్ 242 సాధించి నైతిక విజయం సాదించామన్నారు. అధిష్టానం అశిస్సుల తో పాలేరు లో నేనే పోటీ చేస్తా అన్నారు. ప్రజా వ్యతిరేకతను నుంచి తప్పించుకునేందుకే బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తుంద్నారు. అవసరం ఉందని నా దెగ్గరకు వచ్చిన వారికి కాదనకుండా నాకున్నదాంట్లో సహాయం చేశానన్నారు. ఏ నాడూ ప్రచారం చేసుకోలేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నన్ను బెదిరించినా, ప్రలోభాలకు గురి చేసినా తల వంచలేదన్నారు. పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట న్నారు. హాత్ సే హాత్ పేరుతో ప్రతి ఇంటికి కాంగ్రెస్ మేనిఫెస్టో ను తీసుకుపోవాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నా మన్నారు. రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. కొంత మంది అవాకులు, చావాకులు మాట్లాడుతున్నారని ఎవరెన్ని మాట్లాడినా అదిరేది, బెదిరేది లేదన్నారు. నేను పుట్టింది నేలకొండపల్లి, పెరిగింది ముదిగొండ మండలంలో అని ఎవరో వచ్చి నేను లోకల్ అంటుంటే నవ్వోస్తుందన్నారు. గతంలో నేను మంచి ఉద్దేశంతోనే ప్రజారాజ్యం పార్టీ నుంచి పోటీ చేశానన్నారు. చివరి నిమిషం వరకు పోరాడి మన సత్తా చాటుదామని కార్యకర్తలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్,, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, యువజన నాయకులు యడవల్లి నాగరాజు, ఇలవల పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోక్షిత జన్మదిన వేడుకల్లో పాల్గొన్న భానోత్ మదన్ లాల్

**వైరా, కెరటం న్యూస్**



వైరా మండలం సిరిపురం గ్రామంలో నారపోగు కిరణ్ కుమార్ షర్మిల దంపతుల కూతురు మోక్షిత జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ చిన్నారి మోక్షీత ను ఆశీర్వదించారు. చిన్నారి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మదన్ లాల్ మోక్షీత కు స్వీట్ తినిపించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైరా సొసైటీ డైరెక్టర్ దోంతేబోయన వెంకటేశ్వరావు ,మాదినేని దుర్గాప్రసాద్, కిలారి కిరణ్ కుమార్, మేడూరి రామారావు, శెట్టిపల్లి శ్రీనివాసరావు ఐయినాల కనకరత్నం,మువ్వ క్రిష్ణా ర్జున్,గుంటుపల్లి ముఖేష్ వాకదాని వీరభద్రం, పుచ్చకాయల బాబు,వీలాసాగరం నరేష్,వీలాసాగరం మౌనిక,చప్పిడి భాస్కర్,చప్పిడి రాజలింగం,గొరింట్ల చందు ,గొడ్డుగొండ్ల వెంకటేశ్వర్లు, ఆదూరి ప్రేమ్ కుమార్ ,గుజ్జర్లపూడి దేవరాజ్ ,పారుపల్లి నాగం ,కారుకొండ బోస్ ,పోశం శ్యామ్, వల్లేపు రాము, నల్లమోతు లక్ష్మీనారాయణ, బత్తుల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా మరోసారి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నియామకం

**రాష్ట్ర కమిటీని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



తెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యవర్గాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదివారం ప్రకటించారు. ఖమ్మం జిల్లా మధిరకు చెందిన సీనియర్ నాయకుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాధాన్ని మరోసారి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. మధిర చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వైద్యుడిగా మెరుగైన వైద్య సేవలు అందిస్తూనే సిద్ధాంతానికి కట్టుబడి పార్టీ అభివృద్ధికి కృషిచేస్తున్నారు. మొదటి నుండి పార్టీలో నిబద్ధతగల వ్యక్తిగా పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకి తెలంగాణాలో ప్రధాన అనుచరుడిగా ఉన్న రామనాధాన్ని మరోసారి ఉపాధ్యక్షుడిగా నియమించటంపట్ల కార్యకర్తలు,అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# సిపిఐ ప్రజాపోరు యాత్రకు బిఆర్ఎస్ పార్టీ తరపున సంఘీభావం





వనం నాగయ్య, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి బిజెపి హటావో దేశ్ కి బచావో అనే నినాదంతో లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ-ధరల తగ్గింపు ప్రజా సమస్యల పరిష్కారానికై చేస్తున్నటువంటి సిపిఐ ప్రజాపోరు యాత్ర మధిర చేరుకున్న సందర్భంగా మధిర బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సంఘీభావం తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ బిజెపికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో కలిసి బిజెపి ప్రభుత్వాన్ని దేశం లో గద్దె దించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పూనుకుంది అని దాని కొరకు సంపూర్ణ మద్దతు టిఆర్ఎస్ పార్టీకి ఇస్తున్నటువంటి సిపిఎం సిపిఐ పార్టీలకు నా కృతజ్ఞత తెలియజేస్తూ కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రంలో వామపక్ష పార్టీలతో కలుపుకొని భారత రాష్ట్ర సమితి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, పోటు ప్రసాద్, బెజవాడ రవి గారు, మందడపు రాణి గారు, సిపిఎం నాయకులు ఫణీంద్ర కుమార్, రూరల్ కార్యదర్శి సైదులు, మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ చితారు నాగేశ్వర రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కనుమూరి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాస రావు, కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి మేము సైతం అంటున్న యువకులు

**బియ్యం వితరణ చేసిన యువకులు...**
**వెంకటియ్య తండా యువకులు పెద్ద మనసుతో సేవలు...**
**భద్రు నాయక్ దశదినకర్మలకు క్వింటా బియ్యం వితరణ...**



**కారేపల్లి, ఏప్రిల్ 17 (కెరటం న్యూస్):**

కారేపల్లి మండల పరిధిలోని వెంకటియ్య తండా గ్రామంలో యువకులు ఒక గ్రూపుగా ఏర్పడి బాధిత కుటుంబాల తోడుగా మేము సైతం అంటూ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గ్రామంలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో బానోత్ భద్రు మృతి చెందడంతో వారి చిత్రపటానికి యువ నేతలు, యువకులు ఘన నివాళులు అర్పించి, మృతుడి దశదినకర్మలకు యువకులు బాధిత కుటుంబ సభ్యులకు క్వింటా బియ్యంను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ.. గ్రామంలో ఏ ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించిన మేమున్నామంటూ భరోసా కల్పించి, కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందిస్తున్న యువకులకు అభినందనలు తెలియజేశారు. ఇప్పటికే గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో గ్రామాభివృద్ధిలో పాలుపంచుకుంటూ గ్రామంలో బాధిత కుటుంబాల తోడుగా ఉండాలని యువకులను సూచించారు. బియ్యం అందించిన గ్రామ యువకులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బానోత్ బాలునాయక్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి జర్పుల జగన్, గ్రామ పెద్దలు జర్పుల లాలు నాయక్, గుగులోతు (డాక్టర్) బాబూలాల్, భూక్య నారాయణ సింగ్,బావు సింగ్, యువ నాయకులు వాంకుడోత్ అఖిల్, బానోత్ ప్రేమ్,హరి, చంటి, మోహన్, సోనియా, యువకులు అఖిల్, ఉపేందర్, విజయ్, మహేందర్, బావు సింగ్,ఉదయ్, సాయి, బాధిత కుటుంబ సభ్యులు రాందాస్, లక్ష్మ, బావు సింగ్ తదితరులు పాల్గొన్నారు..

# రంజాన్ తోపాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీరయ్య.



**కెరటం న్యూస్ ఏప్రిల్ 17 దుమ్ముగూడెం::**

ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోపాలను భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ముస్లిం సోదరులకు సోమవారం పంపిణీ చేశారు మండలంలోని లక్ష్మీ నగరం తాసిల్దార్ కార్యాలయంలో రంజాన్ పండుగ సందర్భంగా లబ్ధిదారులకు తోపాలను అలానే ఇఫ్తార్ విందు కోసం 38,000 నగదును మజీద్ ఇమాము ఖాయ్యంకు అందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రతాప్ జెడ్పిటిసి సీతమ్మ ఎంపీపీ రేసు లక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బులు డివిజన్ యూత్ సెక్రటరీ లంక శివ సోషల్ మీడియా చైర్మన్ కను బుద్ధి దేవ ముస్లిం సోదరులు ఎండి జానీ పాషా షేక్ హుస్సేన్ అహ్మద్ రాముదు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలను పరిష్కరించాలంటూ వి ఓ ఏ ల నిరవధిక సమ్మె

**కెరటం న్యూస్ ఏప్రిల్ 17 దుమ్ముగూడెం::**

దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఐకెపి వివోఏ లా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం సిఐటీయు ఆధ్వర్యంలో మండల కేంద్రం లక్ష్మీనగరం బ్యాంకు సెంటర్ వద్ద నిరవధిక సమ్మె చేపట్టారు. సిఐటియు మండల అధ్యక్షులు చిలకమ్మ ఐకెపి వివో ఏ మండల అధ్యక్షులు గద్దల వెంకటేశ్వర్లు కి సంఘీభావంగా పూలదండ వేసి సమ్మె ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్ర అన్యాయం చేస్తుందని చాలీచాలని జీతంతో ఐకెపి వివో లు పనిచేయడం కష్టమని వారికి కనీస వేతనం 26000 చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కనీస వేతనం ఆరోగ్య బీమా తదితర ప్రభుత్వ సౌకర్యాలు కల్పించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు అనంతరం సిఐటియు ఉపాధ్యక్షులు గద్దల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పేర్ ఉద్యోగులకు వేతనాలకు పెంచి వివోఎ ను గుర్తించకపోవడం బాధాకరమని రాష్ట్రంలో అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న వివో ఏలు శ్రమదోపిడికి గురవుతున్నారని వారికీ ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి ఉద్యోగ భద్రత గుర్తింపు కార్డు 26 రూపాయల వేతనం కల్పించేంతవరకు ఈ నిరవేధిక సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల వివోఏలు నాగరాజు కుమారి వెంకటేష్ అరుణ రాజేశ్వరి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలి : ఎంపీపీ రేసు లక్ష్మి

**కెరటం న్యూస్, ఏప్రిల్ 17 దుమ్ముగూడెం::**



రైతులు ప్రభుత్వం కేటాయించిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఎంపీపీ రేసు లక్ష్మి జడ్పిటిసి తెల్లం సీతమ్మ సూచించారు మండలంలోని కే లక్ష్మీపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు వారు పండించిన పంటను కొనుగోలు కేంద్రంలో తీసుకువచ్చి మద్దతు ధరకు అమ్ముకోవాల్సిందిగా సూచించారు రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రం నిర్వహించాలని అధికారులకు తెలిపారు ధాన్యం తేమశాతం 17% లోపు ఉంటే మీ గ్రామ పరిధిలో ఉన్నటువంటి సెంటర్ వద్ద ధాన్యం కొనుగోలు విక్రయించుకోవచ్చని ధాన్యం టోకెన్ కొరకు మండల వ్యవసాయ అధికారి దగ్గర టోకెన్ తీసుకోవాల్సిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెదనాల్లబల్లి సర్పంచ్ మట్ట వెంకటేశ్వరరావు గౌరవరం సర్పంచ్ జ్యోతి పర్ణశాల ఎంపిటిసి తెల్లం భీమరాజు ఏవో నవీన్ కుమార్ వ్యవసాయ సహకార సంఘం సీఈవో ముత్తయ్య సిబ్బంది గంగరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ఎంపీ నామ కృషి

**ఎంపీ నామ చొరవతో ఖమ్మం - కొరివి జాతీయ రహదారి అభివృద్ధికి రూ.124.80 కోట్ల నిధులు మంజూరు**

**ఈ మేరకు కేంద్రం ఆదేశాలు**

**పెద్దతండా జంక్షన్ - పల్లెగూడెం వరకు ఉన్న రోడ్డును 4 లైన్లుగా విస్తరణ, డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు**

**పల్లెగూడెం నుంచి ఎంవీపాలెం వరకు రోడ్డు విస్తరణ**

**వెంకటగిరి క్రాస్ రోడ్డు - కోదాడ క్రాస్ రోడ్, ఏదులాపురం క్రాస్ రోడ్డు నుంచి పెద్దతండా జంక్షన్ వరకు 4 లైన్లుగా రోడ్డు విస్తరణ, డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు**

**బ్లాక్ స్పాట్స్ వద్ద భద్రతపరమైన చర్యలు**

**బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు వెల్లడి**

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 17, కెరటం న్యూస్

ఖమ్మం – కురవి జాతీయ రహదారి ( యన్హెచ్ 365 ఏ ) అభివృద్ధికి సంబంధించి ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో చేసిన కృషి ఫలించింది. ఈ జాతీయ రహదారి మార్గంలో పలు చోట్ల నాలుగు లైన్లుగా రోడ్డు వెడల్పు చేయడం, డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు సంబంధించి ఎంపీ నామ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, లేఖలు అందజేసి, చేసిన కృషి



ఫలితంగా వివిధ అభివృద్ధి పనులకు రూ.124.80 కోట్ల నిధులు తాజాగా మంజూరు కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ఈ విషయమై కేంద్ర జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీతో పాటు సంబంధిత ఉన్నతాధికారులతో ప్రత్యేకించి, పలుమార్లు సమావేశమై, లేఖలు అందించిన నేపథ్యంలో కేంద్రం ఈ జాతీయ రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చిందని నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం – కురవి జాతీయ రహదారిలో పెద్ద తండా జంక్షన్ నుంచి పల్లెగూడెం వరకు ఉన్న రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా విస్తరించడంతో పాటు డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. అలాగే పల్లెగూడెం నుంచి ఎం. వెంకటా యపాలెం వరకు ఉన్న రోడ్డును కూడా విస్త రించేందుకు,బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డు భద్రతా చర్యలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి, నిధులు మంజూరు చేసిందని నామ పేర్కొన్నారు. మొదటి ప్యాకేజీ అభివృద్ధి పనులకు గాను కేంద్ర ప్రభుత్వం రూ. 57.52 కోట్లకు పరిపాలన పరమైన మంజూరు ఇస్తూ ఆదేశాలు జారీ చేసిందన్నారు. అలాగే ఇదే జాతీయ రహదారికి సంబంధించి మరో రెండు చోట్ల ప్రతిపాదించిన పనులకు కూడా కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, పరిపాలన పరమైన మంజూరుకు ఆదేశాలు ఇచ్చిందని నామ చెప్పారు. ఈ జాతీయ రహదారికి సంబంధించి రెండో ప్యాకేజీ లో వెంకటగిరి క్రాస్ రోడ్డు నుంచి కోదాడ క్రాస్ రోడ్డు వరకు, ఏదులాపురం జంక్షన్ నుంచి పెద్ద తండా జంక్షన్ వరకు ఉన్న రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించడంతో పాటు డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు అనుమతినిస్తూ రూ.67.28 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసిందని నామ నాగేశ్వరరావు వెల్లడించారు. ఇదే క్రమంలో రోడ్డు భద్రతకు సంబంధించి ( బ్లాక్ స్పాట్స్) కూడా భద్రతా పరమైన చర్యలు తీసుకునేందుకు కూడా నిధులు మంజూరయ్యాయని నామ పేర్కొన్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రతిపాదిత అభివృద్ధి పనులు గురించి పలుమార్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో పాటు సంబంధిత జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ అధికారులతో ప్రత్యేకించి, సమావేశమై అందజేసిన లేఖలు, చేసిన వినతి, కృషి మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిత అభివృద్ధి పనులకు అనుమతితో పాటు నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసిందని నామ స్పష్టం చేశారు. ఈ నిధులతో చేపట్టే పనులు వల్ల ఆయా గ్రామాలు, ప్రాంతాలు ఎంతో అభివృద్ధిని సాధించడంతో పాటు ప్రజలు ఆర్థికంగా అభివృద్ధిని సాధిస్తారని నామ పేర్కొన్నారు. రవాణా పరంగా కూడా ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని నామ అన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద చేపట్టే అభివృద్ధి పనుల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రజలకు మరింత భద్రత ఉంటుందని నామ పేర్కొన్నారు.

## విశ్రాంత ట్రెజరీ అధికారి హనుమంతరావు మృతి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ట్రెజరీ శాఖలో అసిస్టెంట్ ట్రెజరీ అధికారిగా పదవీ విరమణ చేసిన తాటికొండ హనుమంతరావు (87 )సోమవారం నాడు గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలలో పనిచేసిన వీరికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. మృధు స్వభావిగా అందరి మన్ననలు పొందిన తాటికొండ హనుమంతరావు మృతి కి ఖమ్మం జిల్లా ట్రెజరీ శాఖ నాయకులు, ఉద్యోగులుతో పాటు ట్రెజరీ శాఖ విశ్రాంత ఉద్యోగులు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## కంటి చూపు బాగుంటేనే మనం ఏ పని అయిన, ఏ పనికైనా చేసుకోగలుగుతాం

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

ఖమ్మం, ఏప్రిల్ 17: కెరటం న్యూస్





కంటి చూపు బాగుంటేనే మనం ఏ పని అయిన, ఏ పనికైనా చేసుకోగలుగుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. దృష్టి లోపాన్ని సరిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నగరంలో 23వ డివిజన్ లోని శాంతి నగర్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన శిబిరాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మారిన జీవన విధానం, వివిధ రకాల పని ఒత్తిళ్ల వల్ల కంటి సమస్యల పై దృష్టి పెట్టాలని, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది దృష్టి లోపానికి గురవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాధ పడకూడదని కంటి వెలుగు పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కంటి వెలుగు ఒక మంచి ప్రజా ప్రయోజిత కార్యక్రమం అని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఢిల్లీలో ప్రారంభిస్తామని సాక్షాత్తు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కితాబునిచ్చారని, కంటి వెలుగు మొదటి విడతలో 1 కోటి 50 లక్షల మందికి స్క్రీనింగ్ చేసి 50 లక్షల మందికి కంటి అద్దాలు పంపిణీ చేసామని గుర్తు చేశారు. కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగించుకావాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్ మక్బూల్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, వైద్యాధికారి డా. ఎవాంజలిన్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పర్ణశాల ఆలయం ఉండి ఆదాయం 16 38 వేల రూపాయలు

కెరటం న్యూస్ ఏప్రిల్ 17 దుమ్ముగూడెం

ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల ఉండి ని ఆలయ అధికారులు సోమవారం లెక్కించారు భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి సమక్షంలో ఈ వండి లెక్కింపు నిర్వహించగా రూ.16,38,680/లు ఆదాయం వచ్చినట్టు అధికారులు తెలిపారు గత హుండీ 25.08.2022 న లెక్కించగా ఏడు నెలల అనంతరం సోమవారం మళ్లీ ఉండి లెక్కింపు జరిగింది ఇటీవలే కొద్ది రోజుల క్రితం శ్రీరామనవమి ఉత్సవాలు జరగడంతో పనులకు రాష్ట్ర నలుమూలల నుండి అధిక శాతం భక్తులు హాజరవుడంతో ఉండి ఆదాయం గణనీయంగా పెరిగినట్లు అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్ కుమార్ ఆలయ సిబ్బంది బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు

## గొర్రెల పంపిణీ పథకంలోని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తా

**మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హామీ**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



గొర్రెల పంపిణీ పథకంలో ఉన్న సమస్యలను గొర్రెల మేకల పెంపుకుందారుల సంఘం( జీఎంపిఎస్) రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి ఈరోజు ఉదయం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం జరిగింది.

ఈ వినతి పత్రంలో గొర్రెల బదులు నగదు బదిలీ ద్వారా పథకం అమలు చేసి అవినీతి కి అవకాశం లేకుండా చూడాలని" కోరనైనది. ఒకవేళ గొర్రెలే పంపిణీ చేసిన యాదవ, కురమ యువతకు గొర్రెల బదులు దళిత బంధులాగా ఇతర యూనిట్ల కొనుగోలుకు అవకాశం కల్పించాలని కోరనైనది. మన జిల్లా కు చిత్తూరు, నెల్లూరు, కర్ణాటక జిల్లాలలో కోనుగోలు చేయాలని నిర్ణయించారు. ఈ ఎండలకు ప్రయాణం లో నే సగం మరణించే అవకాశం ఉన్నందున ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల్లో కాపర్లకు నచ్చిన చోట కొనుగోలుకు అవకాశం కల్పించాలని కోరారు. ఇవే కాకుండా గొర్రెల గ్రౌండింగ్ కమిటీలో పశువైద్యాధికారులు ఉండాలని, కుల దృవీకరణ సర్టిఫికెట్ ల బదులు గతంలో మాదిరిగా సొసైటీ అధ్యక్షులు సంతకాలతో అవకాశం కల్పించాలని, చనిపోయిన సభ్యుల నామినీ కి ఫ్యామిలీ సర్టిఫికెట్ కాకుండా మరణ ధ్రువీకరణ పత్రం ద్వారా అవకాశం కల్పించాలని కోరారు. జిల్లాలో 33,568 మంది సభ్యులలో "బి" లిస్టులో 16,228 మంది సభ్యులు ఉన్నారని వీరిలో ఇప్పటికే 9,000 మంది సుమారు 40 కోట్ల రూపాయల వాటా దానం చెల్లించి పది నెలలు అవుతుందని ఇప్పుడు మిగతా సభ్యులు వాటాదనం చెల్లిస్తున్నందున కాపరులు ఇబ్బంది పడకుండా నిర్దిష్ట గడువులోగా గ్రౌండ్ చేయాలని మొదలగు గొర్రెల పంపిణీ పథకం పంపిణీలో సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చెస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతలచెర్వు కోటేశ్వరావు, తుశాకుల లింగయ్య, జిల్లా నాయకులు మొర్రి మేకల అమరయ్య, గజ్జి సూరిబాబు, నరేష్, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.